# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 511 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.09 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4




## సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 08**

రాజకీయాల్లోకి అడుగుపెట్టి కేవలం 17 సంవత్సరాల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన విప్లవాత్మక నాయకుడు అనుముల రేవంత్ రెడ్డి, 2006లో మహబూబ్నగర్ జిల్లా మిడ్జెల్ జడ్పిటిసిగా ప్రారంభమైన ఆయన ప్రస్థానం 2023 డిసెంబర్ 7న తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నవంబర్ 8న 57 ఏడాదిలోకి అడుగు పెట్టబోతున్నారు. సీఎం జన్మదినం సందర్భంగా ఒకరోజు ముందు నుండే ఆయనకు అత్యంత వినూత్న రీతిలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి 57వ జన్మదినాన్ని పురస్కరించు కుని, తెలంగాణ ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ సృజనాత్మకంగా ఒక బహుమతిని అందించారు.సాయికుమార్ సీఎం రేవంత్ రెడ్డికి 57 కిలోల సన్నబియ్యంతో ప్రత్యేకంగా రూపొందించిన చిత్రపటాన్ని బర్త్ డే గిఫ్ట్‌గా అందించారు. రేవంత్ రెడ్డి పేదల కోసం అమలు చేస్తున్న ప్రజా సమస్యలు విన్న వెంటనే స్పందించే నేతగా రేవంత్ రెడ్డి,మంచి మానవత గుణాలను ఆచరిస్తున్నారు ఆపదలో ఉన్న వారికి సహాయం చేసే స్వభావం ఆయనను మాస్ లీడర్ గా నిలబెట్టింది, పేద ప్రజలందరికీ తన ప్రభుత్వం ఉన్నదనే భరోసా కలిగిస్తున్నాడు. 17 ఏళ్ల



ప్రయాణంలో ఆయన చేసింది తరతరాలకు ప్రేరణ రాజకీయాల్లో కష్టపడితే లక్ష్యాలు సుసాధ్యమవుతా యనే సజీవ సాక్ష్యం అనుముల రేవంత్ రెడ్డి, నేడు సీఎం రేవంత్ రెడ్డి,జన్మదినం ఆయనకు తెలంగాణ ప్రజల అభినందనలు,అభిమానం ఎప్పుడు అండగా ఉండాలని కోరుకుంటూ.....

## ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీతక్క




## ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశ్రీ రచనలు అందించారు





యాదాద్రి భువనగిరి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 8 పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి కి యాదగిరిగుట్ట ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. పుట్టిన రోజును పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులందరికీ రేవంత్ రెడ్డి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## అమరావతిలో 12వ ఎస్ ఐ పి బిసమావేశం



**అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 8**

రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఏపీలో 85,870 కొత్త ఉద్యోగ అవకాశాలు 16 నెలల్లో మొత్తం రూ. 8.08 లక్షల కోట్ల పెట్టుబడులు కస్టర్ విధానంలో పారిశ్రామిక అభివృద్ధి-సీఎం 3 మెగాసిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధి-సీఎం





## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఆ రెండ్రోజులు 144 సెక్షన్

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఆంక్షలు విధిస్తూ పోలీసు శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజా శాంతి, భద్రత కోసం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో సెక్షన్ 144 అమల్లో ఉంచుతూ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తెలిపారు. ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకేచోట గుమికూడడం నిషేధం. ఈ నిషేధం 200 మీటర్ల పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్లకు వర్తిస్తుంది. పోలింగ్ జరిగే తేదీ నవంబర్ 11న.. ఉదయం 6 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు నియోజకవర్గ పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని సజ్జనార్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెల్లడించే నవంబర్ 14న.. ఉదయం 6 గంటల నుంచి, నవంబర్ 15న ఉదయం 6 గంటల వరకూ 144 సెక్షన్




అమల్లో ఉంటుందని పోలీస్ శాఖ వెల్లడించింది. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజా శాంతి, శాంతి మరియు ప్రశాంతతను కాపాడే ఉద్దేశంతో.. నగర పోలీస్ చట్టం, 1348 (నం.IX) సెక్షన్ 67 (సి) కింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని ఈ ఆదేశాలను ఇచ్చినట్లు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ పేర్కొన్నారు. ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు సందర్భంగా.. పబ్లిక్ రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో టపాసులు పేల్చడం, టపాసులు విసరడం నిషేధం అని ఈ నోటీసుల్లో పోలీసులు స్పష్టం చేశారు. పోలీసు శాఖ ఆదేశాలను ఉల్లంఘించిన ఏ వ్యక్తి అయినా ప్రాసిక్యూషన్‌కు గురవుతారని పోలీసులు హెచ్చరించారు.

## ఏడు పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు




**ఆంధ్రప్రదేశ్ నివాస న్యూస్ నవంబర్ 8**

కుప్పంలోని ఏడు పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు గారు. రూ. 2,203 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏడు సంస్థలు. హిందాల్కో, శ్రీజా డైరీ, ఏస్ ఇంటర్నేషనల్, ఎస్ వి ఎఫ్ సోయా, మదర్ డైరీ, E-Royce EV, ALEAP మహిళా పార్కులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన.




## నోబెల్ గ్రహీత జేమ్స్ వాట్సన్ కన్నుమూత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8**

డిఎన్ఏ నిర్మాణాన్ని కనుగొన్న అమెరికన్ శాస్త్రవేత్త, జేమ్స్ వాట్సన్ (97) తుదిశ్వాస విడిచారు. 20వ శతాబ్దపు గొప్ప శాస్త్రీయ పురోగతిలో (DNA నిర్మాణం) కీలక పాత్ర పోషించిన వారిలో వాట్సన్ ఒకరు.

## వీధి కుక్కలు కనిపిస్తే తరలించాలని సంచలన ఆదేశం

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 8 దేశంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధి కుక్కల దాడిలో చనిపోతున్న వారి సంఖ్య బాగా పెరుగుతోంది. అదే సమయంలో జంతు ప్రేమికులు మాత్రం వీధి కుక్కల విషయంలో కరుణ చూపాలని అంటున్నారు. ఇలా భిన్నాభిప్రాయాలు నెలకొన్న నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయ స్థానం ఈ విషయం మీద దాఖలైన పిటిషన్లను విచారించి తాజాగా తీర్పు వెలువరించింది.

తలగించాల్సిందే

జనాలు ఎక్కువగా ఉండే ఆసుపత్రులు రైల్వే స్టేషన్లు బస్టాండ్లలో వీధి కుక్కలను లేకుండా చూడాలని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొంది. ఒకవేళ




అక్కడ కనిపిస్తే కనుక వాటిని షెల్టర్ హెూం లకు తరలించాలని ఆదేశిం చింది. అంతే కాదు పాఠశాలల వద్ద కూడా వీధి కుక్కలు ఉండకుండా చూసుకోవాలని కనిపిస్తే తరలించాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



# రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875


# ఘనంగా సి ఎం రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు







**నివాస్ న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ఖమ్మం క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు నిర్వహించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి వారు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ప్రజా ప్రభుత్వాన్ని మరింత ముందుకు నడిపించాలని కోరిన ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి గారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, సురేష్ రెడ్డి, రమేష్, కిరణ్, భద్ర చారి తదితరులు పాల్గొన్నారు

# పత్తి రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

**సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.పత్తి రైతులపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలు తీసుకోకుండా సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా రైతులు పండించిన పంటలను ఎప్పటిలాగే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులు ఏడాది కాలం పండించిన పత్తి పంటలను సిసిఐ లో అమ్ముకునేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.భారీ వర్షాలతో పత్తి పంట దెబ్బతిని రైతులు తీవ్ర మనోవేదనలో ఉన్నారని ఇలాంటి సమయంలో కపాస్ కిసాన్ యాప్ లు తెచ్చి వారిని ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు.ఎకరాకు ఏడు క్వింటాల నిబంధన ఎత్తివేయాలని,యాప్ ను రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.రైతులు తీసుకువచ్చిన పత్తిని ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేసి త్వరగా డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని మహేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన శివకుమార్ కర్ని.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలం కర్ని గ్రామానికి చెందిన కొండపల్లి శేఖర్ మణెమ్మ కుమారుడు కొండ పల్లి శివకుమార్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని లో ప్రస్తుతము పదవ తరగతి చదువుతున్న శివకుమార్ క్రీడలపై మక్కువ పెంచుకొని, పాఠశాల పిడి బీ.రూప దగ్గర షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ పొంది, మక్తల్ లో 2023 జూలైలో జరిగిన జిల్లా షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికై, ఆగస్టు 2023 మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరిగిన షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రం పొందినాడు. అలాగే 2024 డిసెంబర్లో మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో జరిగిన జూనియర్ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రం పొందినాడు. అలాగే 2025 మార్చి లో నల్లగొండ లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రము , సిల్వర్ మెడల్ సాధించినాడు. అలాగే నారాయణపేట జిల్లా బిజ్వార్ ల్లో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని సర్టిఫికెట్ పొందినాడు. 2025 సెప్టెంబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన జూనియర్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని మూడో స్థానం పొంది, జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి బి. రూప తెలిపారు. జాతీయస్థాయి షూటింగ్ బాలు కూడలకు ఎంపికైన శివకుమార్ ఈనెల 7 నుండి 10 వరకు . ఉత్తర ప్రదేశ్ గజియాబాద్ లో జరుగుతున్న జాతీయ స్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో తెలంగాణ జట్టు తరఫున ఆడుతున్నాడని ఆమె సంతోషాన్ని వ్యక్తపరిచారు. జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన కొండపల్లి శివకుమార్ ను, అందుకు కృషిచేసిన పిడి బి .రూపను, తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య. ఉపాధ్యక్షుడు బి.గోపాలం ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యాంజనేయులు, రమేష్ కుమార్, పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన శివకుమార్ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల పేదరికాన్ని గుర్తించి, క్రీడల్లో రాణించాలని తపన, ఉత్సాహంతో మా పాఠశాల పిడి బి. రూప దగ్గర క్రీడా మెలకువలు నేర్చుకొని జాతీయస్థాయిలో రాణించి స్పోర్ట్స్ కోటాలో పోలీసు ఉద్యోగం గానీ, పిఈటిగా రాణించాలని నా ప్రథమ లక్షమని శివకుమార్ తెలిపారు.

# గోదావరిఖని పట్టణంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మైసమ్మ ఆలయాలపై విధ్వంసం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన పెదపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**గోదావరి ఖని నివాస్ న్యూస్ నవంబర్ 8**



గోదావరిఖని పట్టణంలో భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా, సుమారు 48 మైసమ్మ ఆలయాలను అధికారులు కూల్చివేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాను. ఇది భక్తుల విశ్వాసాన్ని అవమానపరచే చర్యగా మాత్రమే కాకుండా, స్థానిక ప్రజల సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తాకే దురదృష్టకర సంఘటనగా పరిగణించాలి. ప్రజల భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోకుండా, సాంప్రదాయంగా పూజించబడుతున్న దేవాలయాలను ధ్వంసం చేయడం పూర్తిగా అన్యాయం. ఈ ఘటనకు బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని కోరుతున్నాను. భక్తుల మనోభావాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. ఈ ఘటన పట్ల నిర్లక్ష్యం చూపిస్తే, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉండవు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లాను. గోదావరిఖని ప్రజలు చూపుతున్న ఆవేదనను అర్థం చేసుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

# కళ్యాణదుర్గంలో శ్రీ భక్త కనకదాస జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

## 9 అడుగుల శ్రీ భక్త కనకదాస కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరణ

## వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లిన మంత్రి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**



నవంబర్ 8 కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలో సామాజిక తత్వవేత్త, స్వరకర్త, కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణ, హిందూపురం రోడ్డు, బైపాస్ సర్కిల్ లో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నేతృత్వంలో ఏర్పాటుచేసిన 9 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. బైపాస్ సర్కిల్ కు శ్రీ భక్త కనకదాస సర్కిల్ గా నామకరణం చేశారు. అంతకుముందు బైపాస్ సర్కిల్ కు వేలాది మంది మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి మంత్రి నారా లోకేష్ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఈరోజు నుంచి నగదు భిక్షాటన నిలిపివేయాలి కేంద్రం ఆదేశం.గుడ్ ఐడియా మోదీ జి

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**



నవంబర్ 8బెగ్గర్స్ ఫ్రీ భారత్ ఉద్యమం బెంగుళూరు నుండా ప్రారంభించింది .ఇప్పుడు ఇది జాతీయ ఉద్యమం మరియు దేశం మొత్తానికి వేగంగా అభివృద్ధి వ్యాపిస్తోంది... బిచ్చగాళ్లకు (ఆహారం ం నీరుంబట్టలు) ఇవ్వండి. కానీ ఒక్క రూపాయి కూడా నగదు రూపంలో ఇవ్వకూడదు... బెంగుళూరు, ముంబయి, పూణే, హైదరాబాద్‌లో ఎలాంటి బిచ్చగాడికైనా నగదుఇవ్వకుండా భిన్నమైన ఉద్యమం మొదలైంది...

ఈ ఉద్యమం సరైనదే...

ఎవరైనా (ఆడ / మగ / వృద్ధ / వికలాంగ / పిల్లలు) అడుక్కుంటే డబ్బుకు బదులుగా (ఆహారం ం నీరు) ఇస్తాం, కాని వారు ఈ రోజు నుండి డబ్బు కోసం అడుక్కోరు... ఫలితంగా, అంతర్జాతీయ / జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, 'బిచ్చగాళ్ల' ముఠాలు విడిపోతాయి మరియు పిల్లల అపహరణ దానంతటదే ఆగిపోతుంది... ప్రారంభించండి పోస్ట్‌ను భాగస్వామ్యం చేయండి ... దయచేసి బిచ్చగాడికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకండి. మీకు అనిపిస్తే మీ వాహనంలో బిస్కెట్లు పెట్టుకోండి.. కానీ నగదు చెల్లించవద్దు...

# డిజిటల్ పసిడి బాండ్లకు రక్షణ లేదు..!



న్యూఢిల్లీ : ఆన్‌లైన్‌లో విక్రయిస్తోన్న పసిడి బాండ్లు తమ నియంత్రణ పరిధిలోకి రావని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) స్పష్టం చేసింది. అలాంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు ప్రస్తుత చట్టాల ప్రకారం అవి సెక్యూరిటీలు గానీ, కమోడిటీ డెరివేటివ్‌లు కావని తెలిపింది. కాబట్టి వాటికి సెబీ నియంత్రణ వర్తించదని.. అవి పూర్తిగా సెబీ వెలుపల పని చేస్తాయని పేర్కొంది. అలాంటి ఉత్పత్తులకు సెక్యూరిటీల మార్కెట్ పరిధిలోని పెట్టుబడిదారుల రక్షణ విధానాలు ఏవీ లేవని హెచ్చరించింది. బంగారంలో పెట్టుబడుల కోసం చాలా మంది ఇటీవల కాలంలో డిజిటల్ గోల్డ్‌పై ఆధారపడుతు న్నారు. ముఖ్యంగా దంతెరస్, అక్షయతృతీయ లాంటి రోజున ఫిన్‌టెక్ వేదికలు రూ.100 నుంచే డిజిటల్ పసిడిని ఇంటి వద్ద నుంచే కొనుగోలు చేయవచ్చని వినియోగదారులను ఊరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వినియోగదారులను అప్రమత్తం చేస్తూ ఈ ప్రకటన విడుదల చేసింది. డిజిటల్ లేదా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే గోల్డ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మదుపర్లను హెచ్చరించింది. దీనివల్ల ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందంటూ తెలిపింది. డిజిటల్ గోల్డ్‌లో కౌంటర్ పార్టీ, ఆపరేషనల్ రిస్కులు పొంచి ఉంటాయని హెచ్చరించింది. అంటే సదరు ప్లాట్‌ఫామ్ తిరిగి డబ్బు చెల్లించలేకపోవడం, నిర్వహణపరమైన ఇబ్బందులకు ఆస్కారం ఉంటుందని తెలిపింది. అయితే మ్యూచువల్ ఫండ్స్ అందించే ఎక్స్ఛేంజ్ ట్రేడ్ ఫండ్స్ (ఇటిఎఫ్), స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడయ్యే ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్‌లు (ఇజిఆర్‌ఎస్) వంటివి సెబీ పరిధిలోకి వస్తాయని తెలిపింది.

# 10, 11 తేదీల్లో గుంటూరులో జాతీయ స్థాయి సదస్సు

గుంటూరు : గుంటూరులో జాతీయస్థాయి సదస్సు ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు రూరల్ మండలం, వెంగళాయపాలెంలో 11వ తేదీన జరగనున్న వాటర్‌షెడ్ మహోత్సవ్ ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్ సంచాలకులు మైలపల్లి కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అదనపు కమిషనర్ సి.పి.రెడ్డి, గ్రామీణ అభివృద్ధి శాఖ వాటర్‌షెడ్ విభాగం సంచాలకులు వై.వి.కె.షణ్ముఖకుమార్‌తో కలిసి మంత్రి శనివారం పరిశీలించారు.

# హైదరాబాద్ ఎర్రగడ్డలో ఉద్రిక్తత

## భారీగా చేరుకున్న పోలీసు బలగాలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8

కాంగ్రెస్ నాయకునీ ఇంటిదగ్గర ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలులి తనిఖీలు చేస్తున్న ఇంటిదగ్గర బిఆర్ఎస్ నాయకులు ఆందోళన ఘటన స్థలానికి చేరుకున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి


# 55 మంది సైబర్ నేరగాళ్లు అరెస్ట్ రూ.107 కోట్లు రికవరీ



హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 08

సైబర్ నేరగాళ్ల వలలో అనేక మంది చిక్కుతున్నారు. మాయ మాటలతో అమాయకులను ఈజీగా మోసం చేసి వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో సైబర్ నేరగాళ్లు డబ్బులు కాజేస్తున్నారు. రోజుకో రకంగా కొత్త ఎత్తుగడలతో ప్రజలను మోసం చేస్తూ నగదును దోచుకుంటున్నారు. సోషల్ మీడియాలో పెట్టుబడుల పేరుతో, ఫోన్ కాల్స్, ఫేక్ యాప్‌లు, మెసేజ్ లింక్‌ల ద్వారా ప్రజల బ్యాంక్ వివరాలను సేకరించి డబ్బులు దోచుకుంటున్నారు. రోజు రోజుకు సైబర్ నేరాలు ఎక్కువవడంతో పోలీసులు వాటిపై ఫోకస్ పెట్టారు. అక్టోబర్‌లో సైబర్ నేరాలకు సంబంధించి భారీగా కేసులు నమోదు అయ్యాయి. వీటిని ఛాలెంజ్‌గా తీసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు.. వివిధ రాష్ట్రాల్లో గాలించి మరీ సైబర్ కేటుగాళ్లను అరెస్ట్ చేశారు. సైబర్ నేరాలకు పాల్పడుతున్న 55 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ. 107 కోట్లను రికవరీ చేశారు. అక్టోబర్ నెలలో సైబర్ నేరాలకు సంబంధించి 196 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 55 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి నగదు కోల్పోయిన బాధితులకు వారి సొమ్మును తిరిగి అప్పజెప్పారు. దాదాపు 66 లక్షల రూపాయలను బాధితులకు అందజేశారు. అరెస్ట్ అయిన 55 నిందితులపై దేశవ్యాప్తంగా 136 కేసులు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు. నిందితులు 8 రాష్ట్రాలకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో ఎక్కువ శాతం ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందినవారని సైబర్ పోలీసులు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి సెల్ ఫోన్లు, ల్యాప్ ట్యాప్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు..

# వైసీపీ కేంద్ర కార్యాలయానికి కర్నూలు పోలీసులు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 8

కర్నూలు బస్సు దగ్ధం కేసులో నోటీసులు పార్టీ ప్రధాన కార్యదర్శి (మీడియా) పూడి శ్రీహరికి నోటీసులు ఇచ్చిన పోలీసులు బస్సు దగ్ధానికి మద్యమే కారణమని ప్రచారం చేశారని నోటీసులు ప్రచారం వెనుక వైసీపీ ఉందంటూ కేసు ఇప్పటికే 27 మందిపై కేసులు నమోదు.

# ఊరంతా నాటుకోడి పులుసే.



హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 8

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో నాటుకోళ్లను వదిలేసిన గుర్తు తెలియని వ్యక్తులు.. ఎల్కతుర్తి– సిద్దిపేట జాతీయ రహదారి వెంట సుమారు రెండు వేల కోళ్లను వదిలేసినట్లు అనుమానం.. కోళ్ల కోసం పొలాలు, పత్తి చేన్ల వెంట పరుగులు తీసిన జనం.. కొందరు ఒకటి రెండు కోళ్లను చేతుల్లో పట్టుకొని వెళ్లగా.. మరికొందరు దొరికినకాడికి దొరికినట్లు పదుల కొద్ది కోళ్లను సంచులో వేసుకొని మరీ పరుగులు పెట్టారు. నేడు అనేక కుటుంబాలకు మంచి చికెన్ విందు భోజనం దొరికినట్లైంది.

# పీ ఎం వై- గ్రామీణ్ పథకం దరఖాస్తు గడువు పొడిగింపు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8

గ్రామాల్లో ఇళ్లు లేని పేదలకు కేంద్రం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (PMAY)– గ్రామీణ్ పథకం దరఖాస్తు గడువును పొడిగించింది. నవంబర్ 5న గడువు ముగియగా.. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈ నెల 30 వరకు పొడిగించింది. అర్హులు సచివాలయాల్లోని ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయంతో ఆవాస్‌ంయాప్‌లో నమోదు చేసుకోవాలి. ఇంటి నిర్మాణానికి రూ. 2.5 లక్షలు అందిస్తారు. అర్హులైన వారు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# దుగ్గిరాలలో వ్యాపారి దారుణ హత్య..!



గుంటూరు జిల్లా మంగళగిరి నివాసం న్యూస్ నవంబర్ 8

వీరబాబు అనే వ్యాపారిని హత్య చేసిన దుండగులు... అప్పు ఇవ్వలేదనే వీరబాబును హత్య చేసిన నవీన్, కృష్ణ... పరారీలో నిందితులు నవీన్, కృష్ణ... కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# ప్రభుత్వంతో చర్చలు సఫలం

## రేపటి నుండి తెరుచుకోనున్న ప్రైవేట్ కళాశాలలు?

హైదరాబాద్ నివాస్ న్యూస్



నవంబర్ 8 తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు సంబంధించి ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టుగా ఉ న్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ప్రైవేటు కళాశాలలు ఫీజు బకాయిలు చెల్లింపునకు సర్కారు అంగీకారం తెలిపింది. తక్షణమే రూ.600 కోట్లు విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. మరో రూ.300 కోట్లను త్వరలో చెల్లించేందుకు హామీ ఇచ్చారు. గతంలోనూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.600 కోట్లు ఫీజు బకాయిలు చెల్లించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలు ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కళాశాలల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా సోమవారం నుండి తెరుచుకోనున్నాయి. ఈ మేరకు డిప్యూటీ సీఎంతో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్లుగా ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ప్రైవేటు కళాశాలల బంద్?పై సీఎం స్పందన :ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలను చెల్లిస్తామన్నారు. తమ ప్రభుత్వ హయాం లోని బకాయిలను ముందు గా చెల్లిస్తామని ఆయన వివరించారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దని హితవు పలికారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయన్నారు. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించా రు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదని ఆయన వివరించారు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు.


# కన్నాయిగూడెం మండలం లక్ష్మీపూరం గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి ముగ్గు పోసిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు.



కన్నాయిగూడెం మండలం నివాస్ న్యూస్ నవంబర్ 8 రాష్ట్ర మంత్రివర సీతక్క చొరవతో ఇటీవల MG-NREGS నిధుల కింద 20 లక్షలతో భవాని నిర్మాణ మంజూరు కావడంతో మంత్రి సీతక్క కి లక్ష్మిపూర్ గ్రామ పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలియజేసారు శనివారంరోజున ములుగు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు మంత్రివర్యులు సీతక్క చొరవతో కన్నాయిగూడెం మండలంలోని లక్ష్మిపూర్ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఇటీవల MG-NREGS నిదుల కింద 20 లక్షల భవన నిర్మాణానికి మంజూరు కాగా ఈరోజు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా గారి ఆధ్వర్యంలో మండల కాంగ్రేస్ నాయకులు మరియు లక్ష్మీపురం గ్రామ పంచాయతీ ప్రజలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా గారితో పాటు, మాజీ మండల వైస్ ఎంపీపీ, బొల్లె భాస్కర్,మండల బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం నాగేశ్వర్ రావు, మండల నాయకులు చిదరీ సుమన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు, అగ్గు నారాయణ,మండల నాయకులు బొగ్గుల సుధాకర్, జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ సునార్కని సాంభ శివ,లక్ష్మి పురం రేషన్ డీలర్, అలీం, మండల నాయకులు ఎండీ, రహీం, వెలగందుల నర్సింహారావు, కుందరం మల్లికార్జున,యూత్ గ్రామ కమిటీ అధ్యక్షులు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రజా ప్రతినిధులతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

## మైనంపల్లి హనుమంతరావుతో ఇంటింటి ప్రచారం





హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ తోనే జూబ్లీహిల్స్ మరింత అభివృద్ధి సాధిస్తుందని, చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి వెంకటయ్య గమాజీ వార్డు మెంబర్ భాస్కర్ గారు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం నివాస్ న్యూస్



నవంబర్ 8 భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు . మండలంలోని ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్ నందు చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్కు అప్లై చేసిన వారికి చెక్కులు రావడం జరిగింది. అట్టి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెలం వెంకట్రావు గారికి చేతుల మీదగా సంబంధితులకు అందజేయడం జరిగింది. చెక్కుల పొందిన వారి కుటుంబసభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి, నిత్యం ప్రజలకు సేవ చేస్తూ, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి చెక్కులు అందజేసిన సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిమిషానికి ఎవరో ఒకరు ఈ ప్రపంచాన్ని వీడి పోతూనే ఉన్నారు



**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ నవంబర్ 8**

మనం అందరం మనకు తెలియకుండానే ఆ వరుసలో నిలబడుకునే ఉన్నాము.

మనకు ముందు ఎందరున్నారో

మనకు తెలియదు.

మన స్థానం ఎక్కడో తెలియదు... అది మారదు కూడా... వెనక్కుపోలేము. వరుస నుండి తప్పుంచుకోలేము...

వరుసలో కాచుకుని ఉన్నామని, ఆ క్షణాలు వస్తాయని తెలుసుకుని జీవించడం తప్ప ఏమీ చేయలేము. కావున....

అవసరమైన వారికి చేతనైన సహాయం చేయండి.

ప్రియమైన వారికోసం మీ సమయాన్ని వెచ్చించండి.

న్యాయమైన వారి కోసం మీ సహాయం తోడ్పాటును అందివ్వండి.

మాట సహాయమైనా సరే చేయండి.

మీ ముందు ఎవ్వరినీ ఆకలితో ఉండనివ్వకండి...

చిన్న చిన్న విషయాలను కూడా ఆనందంగా, అందంగా మార్చుకోండి.

మీ చుట్టూ ఉన్నవారిని సంతోషంగా ఉంచడానికి వారిని నవ్వించడానికి ప్రయత్నించండి.

బాధలో ఉన్నవారిని ఓదార్చండి.

ఏ కష్టాలు, బాధలు మారే పరిస్థితులు లేవని కృంగిపోకండి.


ద్వేషాన్ని పంచకండి... ఎవ్వరినీ బాధపెట్టకండి... ఎవ్వరూ శాశ్వతం కారని ఆ వరుసలో మనమూ ఉన్నామని తలచుకుని మంచి నడవడికతో చనిపోయినా బ్రతికే ఉండేలా జీవించడానికి ప్రయత్నిద్దాం....??

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



నివాస్ న్యూస్ ప్రతినిధి.పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రులు ప్రజాప్రతినిధులు ఇతర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క.పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు ఇతర ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు

# ఉప్పల్ పరిధిలో కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8**

హైదరాబాద్ – ఉప్పల్ మల్లికార్జున నగర్ ప్రాంతంలో నివసిస్తూ, ఫిలింనగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన శ్రీకాంత్(42) అనే కానిస్టేబుల్ అక్టోబర్ 23వ తేదీ నుండి విధులకు హాజరు కాకుండా, ఈరోజు తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్ కేసు నమోదు చేసి ఆత్మహత్యకు గల కారణాల గురించి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# మంగళం అటవీ శాఖను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 8**

తిరుపతి జిల్లా, మంగళంలో అటవీ శాఖకు చెందిన ఎర్ర చందనం గొడౌన్ ను శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. 8 గోడౌన్లలో ఉన్న ఎర్రచందనం లాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎ, బి. సీ, నాన్ గ్రేడ్ ల వారీగా దుంగల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి గోడౌన్ లో రికార్డులు పరిశీలించారు. ప్రతి ఎర్ర చందనం దుంగకి ప్రత్యేక బార్ కోడింగ్, లైవ్ ట్రాకింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, పట్టుబడిన దగ్గర నుంచి అమ్ముడుపోయే వరకు ఒక్క దుంగ కూడా మిస్ అవకూడదని అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# అమరావతి : అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష..



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 8**

ప్రజల చేతిలో పల్లె రహదారుల సమాచారం. త్వరలోనే జియో రూరల్ రోడ్ మేనేజ్?మెంట్ సిస్టం తెస్తాం..పైలెట్ ప్రాజెక్టుగా అడవి తల్లి బాటకు అనుసంధానం..సాస్కి నిధులతో పల్లె పండుగ 2.0.. క్షేత్రస్థాయి పర్యటనలతో జల్‌జీవన్, స్వమిత్వ పనుల పరిశీలన.. స్వచ్ఛ జలం, గుంతలు లేని రోడ్లు ప్రథమ ప్రాధాన్యం : డిప్యూటీ సీఎం పవన్

# శంషాబాద్ ఎయిర్పోర్టులో ప్రయాణికులకు ఇబ్బందులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8**

హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రయాణికుల ఆందోళన.. శంషాబాద్ నుంచి వియత్నాం వెళ్లాల్సిన విమానం ఆలస్యం.. రాత్రి నుంచి 200 మంది ప్రయాణికుల పడిగాపులు, తీవ్ర ఇబ్బందులు.. విమానం ఎప్పుడు వెళ్తుందో చెప్పని ఎయిర్‌లైన్స్ సిబ్బంది

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నివాస్ న్యూస్, లక్ష్మీదేవిపల్లి (జిల్లా ప్రతినిధి హేమశ్రీ)**

స్థానిక కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడి, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపి, అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ తొలి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ప్రజా పాలన అందిస్తున్న సంక్షేమ సారధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి, పరస్పరం తినిపించుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా సాహసోపేత నిర్ణయాలు తీసుకుని, కులగణన, ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, రుణమాఫీ, పొలంబాట వంటి ప్రజా అవసరాలను తీర్చుతూ, సంక్షేమ పాలనకు కొత్త దిశ చూపుతున్నారు. ప్రజలు ఆయన నాయకత్వాన్ని గుర్తించి కాంగ్రెస్ పార్టీకి మరో పది సంవత్సరాలు అధికారాన్ని కట్టబెడతారని" వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూణెం శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్ పాషా, మాజీ సర్పంచులు బలరాం నాయక్, బండా వెంకటేశ్వర్లు, తాటి పద్మ, భూక్య పద్మ, బాదావత్ అనూష, పూణెం సంధ్య, అజ్మీర లైలా, పాంచానా పరుపు మహేష్, ఎండి అఫ్సర్ ఖాన్, కొంపల్లి వీరయ్య, ఉబ్బని రాజు, వజ్రా చందు,పాయం లక్ష్మీనరసు,రావు మధు,ధరావత్ దూబులో,ధరావత్ గణేష్,అంతడుపుల కృష్ణ,కుంజ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం లో కంచిపల్లి శ్రీను హత్య కేసు లో అమలాపురం పోలీసులు 8 మందిని అరెస్టు

**అమలాపురం నివాస్ న్యూస్**



నవంబర్ 8 అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా శనివారం మీడియా సమావేశంలో తెలిపారు..

1. గంగుమళ్ల కానుబాబు ( అమలాపురం)

2.. అడబాల శంకర్. అమలాపురం ఈ దరపల్లి

3. నలాది రాంబాబు.. అమలాపురం డైలీమార్కెట్ డైలీ

4.. భాస్కర్ల దుర్గా నాగప్రసాద్. అమలాపురం.. డైలీ మార్కెట్

5.. కరాటం నరేష్.. రెడ్డిపల్లి అమలాపురం మండలం.

6 ఎర్రం శెట్టి లింగయ్య నాయుడు.. వే గివారిపాలెం రాజోలు

7.. వెూర సత్యనారాయణ మాణిక్యాలరావు.. రాజోలు మండలం శివకోడు

8.. మొరం వీర వెంకట శ్రీనివాస్.. రాజోలు శివకోడు. లను అరెస్టు చేశారు.

హత్యకు కారణం.. మృతుడు శ్రీనివాస్ ఏ వన్ ముద్దాయిగా ఉన్న కాసు బాబును దూషించినట్లుగా ఆడియో రికార్డ్ సోషల్ మీడియాలో వైరల్ కావడం. అప్పటికే అప్పులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న కాసుబాబు తన పరువుకి ఇబ్బంది కలిగిస్తున్నారని ఉద్దేశంతో ఈ సంఘటన చేసినట్లు పోలీసులు తెలిపారు.

మీరు వద్ద నుండి మూడు కార్లు

ఒక బుల్లెట్. ఒక స్కూటర్

ఒక కత్తి. 15 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

కేసు దర్యాప్తులో ప్రతిభ చూపిన డి.ఎస్.పి టి ఎస్ ఆర్ కే ప్రసాద్

సర్కిల్ ఇన్స్పెక్టర్లు వీరబాబు. గజేంద్ర కుమార్. పోలీస్ శాఖ సిబ్బందిని. ఐటి కోర్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు...

# వెండిపైనా రుణాలు ఆర్బీఐ కీలక నిర్ణయం!

**దేశీయ మార్కెట్‌లో వెండి ధర కేజీ రూ.1.70 లక్షల వరకు చేరిన వైనం**

**ఇకపై వెండి వస్తువులకు బ్యాంకుల్లో తాకట్టు రుణాలు ఇచ్చే సదుపాయం**

**ఆదేశాలు జారీ చేసిన ఆర్బీఐ**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 8బంగారంపై రుణాల మాదిరిగానే ఇకపై వెండిపై కూడా రుణాలు లభించనున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త మార్గదర్శకాలు 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆర్బీఐ తాజా ఆదేశాల ప్రకారం వాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగ్‌యేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీఎన్) వెండి నగలు, ఆభరణాలు, కాయిన్స్‌ను తనఖా పెట్టుకుని రుణాలు మంజూరు చేయవచ్చు. అయితే వెండి కడ్డీలు, ఈటీఎఫ్‌లపై రుణాలు ఇవ్వరాదని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి గరిష్టంగా 10 కేజీల వరకు వెండిని తాకట్టు పెట్టి రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చు. అలాగే 500 గ్రాముల బరువులోపు సిల్వర్ కాయిన్స్ తాకట్టు పెట్టుకోవడానికి అనుమతి ఉంది. రుణ పరిమాణం వెండి ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా నిర్ణయించబడుతుందని పేర్కొంది. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో వెండి ధర కేజీకి రూ.1.70 లక్షల వద్ద ఉంది. కొన్ని నెలల క్రితం రూ.2 లక్షల మార్క్ దాటిన సంగతి తెలిసిందే.

వెండి రేటు పెరగడానికి కారణాలు

వెండిని కేవలం ఆభరణాలకే కాకుండా పారిశ్రామిక రంగాల్లోనూ విస్తృతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానెల్స్, విద్యుత్ బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్, కండక్టర్లు, వైద్య రంగం, నీటి శుద్ధి, ఫోటోగ్రఫీ తదితర రంగాల్లో సిల్వర్ వినియోగం పెరగడంతో రేట్లు గణనీయంగా పెరిగాయి. వెండి మార్కెట్ పెరుగుదల నేపథ్యంలో ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం ఆర్థిక రంగంలో కీలక మలుపుగా భావిస్తున్నారు.

# రిటైర్మెంట్. అయిన పెన్షనర్ అందరికీ రావాల్సిన వాళ్లు. దాచుకున్న బెనిఫిట్స్ అందజేయాలి.

## అధ్యక్షు కార్యదర్శులు. బి.గోపాలం డిమాండ్ చేశారు.



నివాన్ న్యూన్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పెన్షనర్స్ సంఘం సంగం ప్రతినెల రెండో శనివారం జరిగే సమావేశం ఈనెల 8న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్తల్ కూడాఅధ్యక్షుడు బి.గోపాలం అధ్యక్షతన జరిగిన సమావేశ కార్యక్రమంలో 100 మంది పెన్షనర్స్ పాల్గొని, అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్ మాట్లాడుతూ రిటైర్మెంట్ అయిన విశ్రాంత ఉద్యోగులందరికీ ప్రభుత్వము నుండి రావలసిన బెనిఫిట్స్ గత రెండు సంవత్సరాల నుండి అందలేదని, చాలామంది కి రావాల్సిన బెనిఫిట్స్ అందగా ఆత్మహత్య చేసుకుంటున్నారని, ప్రభుత్వం మొండివైఖరి విడనాడీ వెంటనే పెన్షనర్స్ కు రావలసిన బెనిఫిట్స్ అందజేయాలని, వెంటనే నగదు రూపంలో చెల్లించాలని ,ఐదు డిఏలు ,కొత్త పిఆర్సిని, అమలుపరచాలని, నగదురహిత వైద్య సేవలను ఉచితంగా అందించాలని వారు తెలిపారు. ప్రభుత్వం అవలంబిస్తున్న మొండివైఖరి విడనాడాలని, గత రెండు సంవత్సరాల నుండి రిటైర్మెంట్ అయిన పెన్షనర్లందరికీ వాళ్లకు రావాల్సిన ,వాళ్ళు దాచుకున్న బెనిఫిట్స్ అందజేయాలని అధ్యక్షుడు బి.గోపాలం డిమాండ్ చేశారు. అలాగే నర్వ మండలం అధ్యక్ష కార్యదర్శులను బి. సంజన నారాయణరెడ్డి, కోశాధికారి ఎస్ఎస్ రాములను బి.గోపాలం ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్, కోశాధికారి సిద్ధి లింగయ్య, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్, గౌరవ అధ్యక్షుడు బి. సంజన, కిష్టయ్య గౌడ్ ,తులసప్ప, అరుణ ,సుజాత , , నరసమ్మ, నారాయణరెడ్డి, ఎస్ రాములు, సత్యనారాయణ, నాగిరెడ్డి, గోపాల్, కృష్ణయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య ,సురేందర్, నర్సయ్య, దేవన్న, రామచందర్, సయ్యద్ మౌలానా, మల్లికార్జున్, జగదీశ్వర్ ,బసవరాజ్ 100 మంది సభ్యులు పాల్గొన్నారు.

# బీహార్‌లో పోల్ స్లిప్స్ రోడ్డుపై పారవేత

పాట్నా: బీహార్ తొలిదశ ఎన్నికల్లో. పెద్ద సంఖ్యలో పోల్ స్లిప్స్‌ను రోడ్డుపై పడేశారు. దీంతో ప్రతిపక్ష పార్టీలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. దీంతో ఒక అధికారిని సస్పెండ్ చేశారు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నెల 6న ఆ రాష్ట్రంలో తొలి విడత అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. సరైరంజన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కెఎస్‌ఆర్ కాలేజీ సమీపంలోని రోడ్డు వద్ద పెద్ద సంఖ్యలో వివిపిఎటి స్లిప్పులు పడేశారు. ఈ వీడియో క్లిప్‌ను ఆర్‌జెడి షేర్ చేసింది. ఈ స్లిప్పులను ఎవరు, ఎప్పుడు, ఎవరి ఆదేశాల మేరకు పడేశారు? అని ప్రశ్నించింది. ప్రజాస్వామ్య దోపిడీదారులు ఈ చర్యకు పాల్పడ్డారని, ఇసి సమాధానం చెప్పాలని నిలదీసింది. ఈ సంఘటనపై ఇసి స్పందించింది. పోలింగ్‌కు ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను (ఇవిఎం) పరీక్షించేటప్పుడు మాక్ పోలింగ్ కోసం వినియోగించిన స్లిప్స్ అని తెలిపింది. సమస్తిపూర్ జిల్లా మేజిస్ట్రేట్ సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ జరిపినట్లు పేర్కొంది. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఎఆర్‌వో)ను సస్పెండ్ చేసినట్లు వివరించింది. ఈ సంఘటనపై కేసు కూడా నమోదైనట్లు ఇసి వెల్లడించింది. ఇవిఎంలు ఉంచే స్ట్రాంగ్ రూమ్‌లకు భద్రతను పెంచాలని ఆర్‌జెడి ఎంపి మనోజ్ కె ఝా కోరారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు ఆయన లేఖ రాశారు.

# డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కరించాలి

## నాగారం కాంగ్రెస్ అధ్యక్షుడికి కాలనీవాసుల వినతిపత్రం



**నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా, కీసర మండల్ నాగారం నవంబర్ 8**

నాగారం మున్సిపల్ పరిధిలోని శ్రీ రాఘవేంద్ర స్వామి వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలనే ఉద్దేశంతో కాలనీవాసులు శనివారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో తక్షణ పరిష్కారం కావలసిన డ్రైనేజీ లోపాలు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి సమస్యలను శ్రీనివాస్ రెడ్డికి వివరించిన కాలనీవాసులు, వర్షాకాలంలో మురుగు నీరు నిలిచిపోవడం, రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత విభాగాల దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుంకి సుదర్శన్, ప్రేమ్ చంద్ర రెడ్డి, వందరి వేణు, రమేష్ బాబు, వేణుగోపాల్, యశ్వంత్ రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా..మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికులు కె.ఎన్. రాజశేఖర్,నైనిక రజువా



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం పట్టణం రామవరం బ్రిడ్జి వద్దనున్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ప్రకృతి ప్రేమికుడు, హరిత దీక్ష వ్యవస్థాపకుడు, మన్‌కీబాత్ కె.ఎన్.రాజశేఖర్, సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థిని, ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున కూడా మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలియజేసినట్లు రాజశేఖర్ గుర్తుచేశారు.

# మెగా రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలి.

## కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి సీనియర్ లయన్ మెంబర్ కోనేరు.పూర్ణచందర్రావు లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్.



నేడు కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని సింగరేణి హై స్కూల్ ప్రాంగణంలో జరిగే మెగా రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంత యువత పాల్గొని విరివిగా రక్తదానాన్ని చేయాలని,రక్తాన్ని ఏరియా హాస్పిటల్ లో బ్లడ్ బ్యాంకులో నిల్వ ఉంచడం జరుగుతుందని అత్యవసర సమయాల్లో డాక్టర్లు వినియోగించుకుంటారని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు,రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే నిరుపేద రోగులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జె.బి.బాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు అని అన్నారు.

# స్టేట్ కళా ఉత్సవ్ - 2025లో సత్తా చాటిన గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి

## రాష్ట్ర స్థాయి పాటల పోటీలో ద్వితీయ స్థానం కైవసం




**నివాస్ న్యూస్ పాల్వంచ (జిల్లా ప్రతినిధి హేమశ్రీ)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గిన్నారపు సేవిత శ్రీ వైష్ణవి రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్ పాటల పోటీలో రెండవ స్థానం సాధించి జిల్లా ప్రతిష్టను నిలబెట్టింది. గత నెలలో కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పాటల పోటీలో మొదటి స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వైష్ణవి, హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలో సత్తా చాటి రెండవ స్థానం కైవసం చేసుకుంది. రాష్ట్ర ప్రాజెక్ట్ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, రాధా రెడ్డి చేతులమీదుగా స్మారక చిహ్నం, ప్రశంసాపత్రం అందుకున్న వైష్ణవి, తల్లిదండ్రులు గిన్నారపు నాగేందర్, అంబికా ఆనందం వ్యక్తం చేస్తూ,తమ కుమార్తె చదువులోనే కాదు,గానంలో కూడా ప్రతిభ కనబరుస్తోంది. భవిష్యత్తులో అన్ని రంగాల్లో అగ్రస్థానం సంపాదించాలని ఆశిస్తున్నామని తెలిపారు. నవభారత్ పాఠశాల యాజమాన్యం వైష్ణవిని అభినందిస్తూ, "ఈ విజయం పాఠశాలకే గౌరవకారణం. ఆమె ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలిచింది. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాం" అని తెలిపింది.

# విద్యార్థుల హాజరు శాతం పెంచాలి ఉప కలెక్టర్ (ట్రైనీ) సౌరభ్ శర్మ, ఐఏఎస్



**నివాస్ న్యూస్ పాల్వంచ**

పాల్వంచ మండలంలోని బొల్లోరిగూడెం ప్రాథమిక పాఠశాలను ఉప కలెక్టర్ (ట్రైనీ) సౌరభ్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నలభై మంది విద్యార్థులు ఉండగా,ఇరవై ఆరు మంది మాత్రమే హాజరైనట్టు గమనించిన ఉప కలెక్టర్ ,గైర్హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రతిరోజు మాట్లాడి హాజరు పెంపు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయునికి ఆదేశించారు.ముఖ గుర్తింపు ఆధారిత హాజరు విధానం కోసం ఇచ్చిన యంత్రాన్ని (ట్యాబ్) వినియోగించకపోవడం పై ప్రశ్నించగా,దానికి సిమ్ కార్డు లేకపోవడంతో సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలిని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. స్వచ్ఛత 5.0 కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. మధ్యాహ్న భోజనం కొంతమంది విద్యార్థులు ఇంటి నుంచే తెచ్చుకోవడాన్ని గమనించి, విద్యార్థులకు నచ్చే విధంగా, నాణ్యమైన ఆహారం మెనూను అనుసరించి వండాలని సూచించారు. తదుపరి జగన్నాథపురం ఉన్నత పాఠశాలను సందర్శించి, స్వచ్ఛత కార్యక్రమం కింద స్క్రాప్‌ను తొలగించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బంది ద్వారా పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలని ఆదేశించారు.బోధన కోసం ఇచ్చిన ప్రదర్శనా పరికరాలు (ఇ ఎఫ్ పీలు) సక్రమంగా వినియోగించకపోవడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించి, వాటి ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాశాఖ సమన్వయకర్తలు ఎస్.కె. సైదులు,ఎన్.సతీష్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మంగమ్మ,ఉపాధ్యాయుడు రాజశేఖర్, సి ఆర్ పి గంగరాజు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ప్రకృతి ప్రేమికుడు బాలునాయక్



**నివాస్ న్యూస్ ఇల్లందు**

ప్రకృతి పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏటిఈసి జిల్లా అధ్యక్షుడు బాలునాయక్ ఇల్లందులో హిందీ పండిట్ సీనియర్ ఉపాధ్యాయుడు రమేష్ దంపతులకు మొక్కలు అందించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శుభకార్యం నాడు ఒక మొక్క నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మట్టి తరలింపు దాడులపై మట్టి రాజు ఆవేదన

## అనుమతులు ఇవ్వకుండా జరిమానాలు  కేసులతో ఇబ్బందులు






నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా, కీసర మండల నవంబర్ 8 కీసర మండలంలో మట్టి తరలింపు వ్యవహారంపై మైనింగ్ మరియు పోలీసు శాఖలు సంయుక్తంగా చేసిన దాడులపై కొండ కనకరాజు అలియాస్ 'మట్టి రాజు' ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇలా వివరించారు: యాత్రలో ఉన్న సమయంలో ఈ దాడులు జరిగినట్లు పేర్కొన్న కనకరాజు, "అప్పుడు మా వాహనాలు ఎలాంటి సమాచారం లేకుండా అధికారులు సీజ్ చేశారు. రైతుల భూములను వ్యవసాయ నిమిత్తం చదును చేస్తే, ఆ మట్టిని తప్పనిసరిగా ఇతరచోటుకు తరలించాల్సి వస్తుంది. ఈ సందర్భంలో అధికారులు దాడులు చేసి, ప్రభుత్వానికి భారీ ఎత్తున చలాన్లు వేసి, మేము జరిమానాలు కట్టి వాహనాలను విడిపించుకోవాల్సి వస్తోంది," అని తెలిపారు.

అనుమతుల సమస్యను ప్రస్తావిస్తూ

"మేము అనేకసార్లు అధికారుల వద్ద మట్టి తరలింపుకు అనుమతుల కోసం ప్రయత్నించాం. కానీ అనుమతులు ఇయ్యకపోవడంతో ఇలాచేయవలసి వస్తోంది. ప్రతి సారి ఇలా వాహనాలు సీజ్ చేయడంతో, మేము ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ జరిమానాలు కట్టి వాహనాలు తెచ్చుకోవాల్సి వస్తోంది. దీనివల్ల మాకు తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి," అని అయన వేదన వ్యక్తం చేశారు.

ఇకపై అనవసర కేసులు వద్ద

"మనపై అనవసరమైన కేసులు నమోదు చేయడం అన్యాయం. పేదలింటి నిర్మాణాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇంద్రమ్మ ఇళ్లకు మేము ఉచితంగా మట్టి కూడా పోసిన రోజులు ఉన్నాయి. అలాంటి మమ్మల్ని కక్షసాధింపుతో టార్గెట్ చేయడం సమంజసం కాదు," అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

అధికారులకు విజ్ఞప్తి

"రైతుల భూములు వ్యవసాయ పనుల కోసం చదును చేసే సమయంలో మట్టిని తరలించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తే, దానికి సంబంధించిన చలాన్లు మేమే చెల్లిస్తాం. మా వ్యాపారం నిష్కంతకంగా సాగేందుకు సహకరించాలి" అని కోరారు.

చివరగా, అధికారులు తమ సమస్యలపై స్పందించి, అనుమతులు ఇవ్వడం ద్వారా మట్టితరలింపు వ్యాపారులను ఆదుకోవాలని మట్టి రాజు మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు





నివాస్ న్యూస్ / మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 8 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, శనివారం నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి చౌరస్తాలో ఉన్న ఆదర్శ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధాశ్రమంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వృద్ధులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ వేడుకలకు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు రామారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వృద్ధులతో కలిసి నాయకులు కేక్ కట్ చేయగా, ఆ తరువాత ప్రత్యేక భోజన విందు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా తమకు ఇలాంటి ఆత్మీయత చూపించడం పట్ల వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజేఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, దమ్మాయిగూడ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంజీవరెడ్డి, బాల్ రెడ్డి, గోవింద్ సింగ్, మాదిరెడ్డి రాజిరెడ్డి, దిలీప్ సహా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ్రమ ఉన్నత పాఠశాల కరక గూడెంలో బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ప్రారంభం

## భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిర్సా : హెచ్ ఎం తాటి రామచంద్ర రావు





**నివాస్ న్యూస్ పినపాక**

బిర్సా ముండా జయంతి ఉత్సవాలలో భాగంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల కరకగూడెం నందు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం తాటి రామచంద్ర రావు మాట్లాడుతూ..భారత ఆదివాసీ స్వాతంత్ర్య పోరాటానికి జెండా పట్టిన ధీశాలి బిర్సా ముండా అన్నారు.చిన్న వయస్సు నుంచే బ్రిటీష్ పాలకులు, భూస్వాముల దోపిడీపై పోరాటం చేశారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయన జయంతి రోజును జన్ జాతీయ గౌరవ దివాస్ ప్రకటించిందని తెలియజేశారు.అందుకే నేడు దేశవ్యాప్తంగా ఆదివాసీలు, గిరిజనులు ఆత్మగౌరవ వేడుకలు జరుపుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ రవీందర్,సాయన్న,శ్రీను, గంగరాజు,వెంకటేశ్వర్లు, సరోజినీ,భీమా సింగ్, తాటి అశోక్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశం.




హైదరాబాద్ న్యూస్ నవంబర్ 8

హైదరాబాద్‌ను మహానగరంగా తీర్చిదిద్దింది కాంగ్రెస్ కాదా?.. మెట్రో, ఔటర్ రింగ్ రోడ్, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఇలా అన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చింది.లి ఐటీ కారిడార్‌ను రద్దు చేసింది మోదీ, కేసీఆర్ కాదా?.. తెలంగాణలో ప్రధాన ప్రాజెక్ట్‌లు తెచ్చింది కాంగ్రెస్. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.. 2004–2014 వరకు హైదరాబాద్ గ్రోత్ ఇంజన్‌గా ఉండేది. 2024లో రూ.8.11 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని మాకు అప్పగించారు.. గ్రోత్ ఇంజన్ అంతా కాంగ్రెస్‌తోనే సాధ్యం. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కూలిపోయింది.. సచివాలయంలో దేవాలయం కూల్చేస్తే కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు. ప్రగతిభవన్‌లో కేసీఆర్ విలాసవంతమైన జీవితం గడిపారు.. కొడుకు భవిష్యత్తు, వాస్తు కోసమే.. రూ. 2 వేల కోట్లతో కేసీఆర్ కొత్త సచివాలయం కట్టారు. ప్రతిపక్షాలపై నిఘా పెట్టేందుకే కమాండ్ కంట్రోల్ రూమ్.. GHMCపై రూ.10 వేల కోట్ల అప్పులు చేశారు. %L&T%ని బ్లాక్‌మెయిల్ చేసి కోట్లు వసూలు చేశారు.. కిషన్‌రెడ్డి , కేటీఆర్ బ్యాడ్ బ్రదర్స్.. ఇద్దరూ కలిసి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. వరదల్లో హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం నుంచి కిషన్‌రెడ్డి చిల్లి గవ్వ తీసుకురాలేదు.. కాళేశ్వరం కట్టడం, కూలడం మూడేళ్లలోనే జరిగిపోయింది.. లక్ష కోట్లు గోదావరిలో పోశారు. 2047 విజన్ డాక్యుమెంట్ ప్లాన్ చేస్తున్నాం.. పదేళ్లు అండగా ఉండండి.. తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తా. గంజాయి, డ్రగ్స్ వాడితే తొక్కి నార తీస్తా. చెరువులు ఆక్రమించిన వారిలో ఎంత పెద్దవాళ్లు ఉన్నా చర్యలు తప్పవు : సీఎం రేవంత్ రెడ్డి

# డిప్యూటీ సీఎం భట్టితో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాల చర్చలు సఫలం.




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8

రేపటి నుంచి తెరుచుకోనున్న ప్రైవేట్ విద్యాసంస్థలు. కాలేజీల యాజమాన్యాలు రూ.1500 కోట్లు అడిగాయి. ఇప్పటికే రూ.600 కోట్లు విడుదల చేశాం. మరో రూ.600 కోట్లు వెంటనే విడుదల చేస్తాం. త్వరలో మరో రూ.300 కోట్లు విడుదల చేస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై త్వరలో కమిటీ వేస్తాం–డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

# అమరావతి నిర్మాణానికి రూ.7,500 కోట్ల రుణం.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 8

రుణం మంజూరుకు సంబంధించిన పత్రాలను సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ సమక్షంలో సీఆర్డీయే కమిషనర్ కన్నబాబుకి అందజేత.


# పాట్నా చేరుకున్న మంత్రి నారా లోకేష్.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 8

నారా లోకేష్ కు స్వాగతం పలికిన బీజేపీ నేతలు. నారా లోకేష్ వెంట పాట్నా వెళ్లిన టిడిపి ఎంపీలు. మరికాసేపట్లో బీహార్ పారిశ్రామికవేత్తలు, బీహార్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశాల్లో పాల్గొననున్న మంత్రి నారా లోకేష్.

# రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అద్భుత పథకాల్లో పీఎం కిసాన్ యోజన ఒకటి.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 8

ఇక్కడ ఏటా పంట సాయం కింద రూ. 6 వేలు నేరుగా వారి అకౌంట్లలోనే వేస్తారు. దీనిని 3 విడతల కింద ఇస్తారు. ఇప్పటివరకు 20 విడతల్లో డబ్బులు రాగా.. 21వ విడత కోసం ఎదురుచూస్తున్నారు. అతి త్వరలో అకౌంట్లో ఈ డబ్బులు పడనున్నాయి. ఇక్కడ స్టేటస్ కూడా ముందే చెక్ చేసుకోవచు...

# జెఎన్‌యులో లెఫ్ట్ ప్యానల్ విజయంపై హర్షం



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఎఎన్‌యు : ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో వామపక్ష విద్యార్థి సంఘాల ప్యానల్, పాండిచ్చేరి యూనివర్సిటీలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) విజయం సాధించిన సందర్భంగా ఆచార్య నాగార్జున యూరివర్సిటీలో ఎస్ఎఫ్ఐ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా వర్సిటీలో శనివారం కేక్ కట్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.కిరణ్ మాట్లాడుతూ దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మమైన జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో మతోన్మాద శక్తులను లెఫ్ట్ ప్యానల్ ఓడించిందన్నారు. ఇందుకు జెఎన్‌యు ఎస్ఎఫ్ఐ కమిటీకి విప్లవాభినందనలు తెలిపారు.

## పర్యావరణ మార్పులతో సేద్యానికి చేటు

న్యూఢిల్లీ బ్యూరో : పర్యావరణ మార్పులతో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని నైజీరియా వ్యవసాయశాఖ మంత్రి అడెమోలా ఎ.అడెన్లే తెలిపారు. పర్యావరణ మార్పులతోపాటు ప్రపంచీకరణ విధానాల వల్ల ప్రపంచంలోని పలు దేశాలు ముఖ్యంగా ఆఫ్రికా దేశాలు తీవ్ర ఆహార కొరత, ఆహార భద్రత సమస్యలను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. కేరళలోని తిరువనంతపురంలో ఫౌండేషన్ ఫర్ అగ్రేరియన్ స్టడీస్ (ఫాస్) నిర్వహిస్తోన్న అంతర్జాతీయ వ్యవసాయ సదస్సు మూడోరోజు శనివారం కొనసాగింది. ప్లీనరీ సమావేశంలో పలు ఆఫ్రికా దేశాల ప్రతినిధులు, వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాల వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు పలు పత్రాలు సమర్పించారు. ఆహార ధాన్యాలతో సహా దిగుమతులపై ఆధారపడటంతో ఆహార కొరత, పిల్లల పౌష్టికాహార లోపం సమస్యలు ఎదుర్కొంటున్నామని పలు ఆఫ్రికా దేశాలు తెలిపాయి. ఇక్రిసాట్ ప్రపంచ ప్రతినిధి మాట్లాడుతూ.. ఆహార ధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త, స్వామినాథన్ సహచరుడు జయరాజన్ మాట్లాడుతూ వాతావరణ, పర్యావరణ మార్పులు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయని, ఫలితంగా ఆకలి, పౌష్టికాహార లోపం సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఆహార సమస్యను ఎదుర్కోవడంతోపాటు అందరికీ ఆహారం అందేలా, అసమానతలు తొలగేలా పరిశోధనలు, నిర్ణయాధినేతల ప్రయత్నాలు ఉండాలని పలువురు శాస్త్రవేత్తలు తమ పత్రాల్లో పేర్కొన్నారు.

# పోరిక దీపిక రాజేష్ కుమారుడు జశ్విన్ నాయక్, కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్





ములుగు జిల్లా 8 నవంబర్ న్యూస్

ములుగు జిల్లా మదనపల్లి గ్రామంలో పోరిక దీపిక రాజేష్ కుమారుడు జశ్విన్ నాయక్, కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు మరియు లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, రిటైర్డ్ గ్రేటర్ మున్సిపాలిటీ సానిటరీ ఇనిస్పెక్టర్ కోర్ర భారతి ధరమ్ సింగ్, గవర్నమెంట్ టీచర్ లావుడియా సరిత గణపతి, ఐటీడీఏ సీనియర్ అసిస్టెంట్ పోరిక వనిత రవినాథ్, గవర్నమెంట్ లెక్చరర్ లావణ్య చరణ్ సింగ్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సభావాట్ శిరీష రాందాస్, పోరిక కైకాబాయి, జరుపుల రాధిక బాలు నాయక్, శశికాంత్, గవర్నమెంట్ టీచర్ భూక్య పద్మ మల్ సూర్య, ఆర్టీసీ డిపార్ట్మెంట్ రేణుక రాజన్న, గవర్నమెంట్ బ్యాంక్ ఎంప్లాయ్ మౌనిక రమేష్, టీచర్ సునావత్ అనిత రాజన్న, డైరీ ఫార్మ్ ఓనర్ చిట్టి వేణు, టీచర్ నిర్మల సారంగపాణి, రాజమ్మ చందు నాయక్, పోరిక రాజన్న, రవి,పోరిక సుమ సునీల్, చరణ్ సింగ్, జరుపుల ప్రేమా లాలు నాయక్, విజయ రాజు నాయక్, రజిత రమేష్, మొదలైన వారు ( లక్కీ ) జశ్విన్ నాయక్, కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది

పోరిక దీపిక రాజేష్ ముద్దుల కుమారుడు జశ్విన్ నాయక్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బంధుమిత్రులు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



సీరోల్ నవంబర్ 08(నివాస్ న్యూస్) మండలంలోని చింతపల్లి గ్రామం బొడ్రాయి సెంటర్ లో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశానుసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెరిపోతుల మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్ర యాకయ్య ఎస్ కే జానీ మియా దొంతగాని వీరన్న ధీరావత్ కోటి చిర్రా అశోక్ గంధసరి యాకయ్య భూక్యా రమేష్ పాపారాయుడు భూక్యా సాగర్ బలే ఘాట్ వసంతరావు భూతంగోపాల్

కడారి ఎర్రయ్య గడ్డం వీరన్న తారావత్ శంకర్ తరావత్ రాజు మోతే సీతారాం గంధసిరి రాజు భూతం అంజి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయ సిబ్బందితో సీఎం చంద్రబాబు సమావేశం



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 8

48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని చంద్రబాబు ఆదేశం – పింఛన్లు, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొనని ఎమ్మెల్యేలకు నోటీసులు – పింఛన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాల్సిందేనని తేల్చిచెప్పిన సీఎం – కార్యకర్తలకు బీమా, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో పాల్గొనాల్సిందేనని ఆదేశం –వివరణ తీసుకున్నాక చర్యలకూ వెనకాడబోమని చంద్రబాబు హెచ్చరిక – పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలను కలుపుకుని వెళ్లాలన్న చంద్రబాబు – ఎవరైనా పాల్గొనకపోతే వెంటనే వివరణ తీసుకుని, తనకు చెప్పాలన్న సీఎం – ప్రభుత్వానికి ఉన్న నిధుల కొరతపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్న సీఎం

## 'వైకాపా ఆదేశాల మేరకే అసభ్య పోస్టులు పెట్టా'



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 8

విదేశాల్లో ఉండి సామాజిక మాధ్యమాల్లో తెదేపా, జనసేన నేతలు, మహిళలపై అసభ్యకరంగా, అత్యంత నీచంగా పోస్టులు పెడుతున్న వైకాపా సానుభూతిపరుడు, ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్త మాలపాటి భాస్కరరెడ్డిని పెనమలూరు పోలీసులు గురువారం అరెస్టు చేశారు.